:: " శ్రీమద్భగవద్గీత " - కార్యక్రమ ముగింపులో ... :: (19.02.2021) ::

**01.** పల్లవి : ఇట్టి ముద్దులాడి బాలు డేడవాడు వాని ।
బట్టి తెచ్చి పొట్టనిండ బాలు వోయరే ॥ ॥ ఇట్టి ॥

**02.** చరణం : గామిడై పారితెంచి కాగెడి వెన్నెలలోన ।
చేమ పూవు కడియాల చేయి పెట్టి ।
చీమ గుట్టెనని తన చెక్కిట గన్నీరు జార ।
వేమరు వాపోయే వాని వెడ్డు వెట్టరే ॥ ॥ ఇట్టి ॥

**03.** చరణం : ముచ్చువలె వచ్చి తన ముంగ మురువుల చేయి ।
తచ్చెడి పెరుగులోన దగబెట్టి ।
నొచ్చెనని చేయిదీసి నోర నెల్ల జొల్లుగార ।
వొచ్చెలి వాపోవువాని నూరడించరే ॥ ॥ ఇట్టి ॥

**04.** చరణం : ఎప్పుడు వచ్చెనో మా యిల్లు చొచ్చి పెట్టెలోని ।
చెప్పరాని వుంగరాల చేయి పెట్టి ।
అప్పడైన వేంకటాద్రి అసవాలకుడు గాన ।
తప్పకుండ బెట్టె (బట్టి) వాని తలకెత్తరే ॥ ॥ ఇట్టి ॥

\- - -